
# ప్రేమించని ప్రేమికులు



సన్నగా వానజల్లు కొసరి కొసరి పడుతూంది.

తారురోడ్డుమీద సాఫీగా సాగిపోతూంది మా కారు. కృష్ణారెడ్డి మౌనంగా డ్రైవ్ చేస్తున్నాడు. నేనూ మాట్లాడక చీకటివెలుగులనీ, చినుకులనీ చూస్తూ కూర్చున్నాను. అల్లంతదూరాన ఇ. ఎస్. ఐ. హాస్పిటల్ పేరు ఎర్రటి దీపాల అక్షరాలతో వెలుగుతూ కనిపిస్తూంది.

వానలో తడుస్తున్న ఓ యువతి చెయ్యి చాపింది.

కారు హంసలా మెల్లిగా ఆమెని సమీపించి ఆగింది. కారు లైట్ల వెలుగులో ఆమెను గుర్తుపట్టాను. సుబ్బలక్ష్మి.

"హల్లో, సుబ్బు! సుబ్బలక్ష్మి" అన్నాను.

"ఓహో మీరా! ఎక్కణ్ణించి?"

"సనత్‌నగర్‌లో మా మిత్రుణ్ణి కలిసి . . ."

"మా వెధవని ఒకణ్ణి కలిసి అను" అన్నాడు రెడ్డి.

నేను నవ్వాను. "నువ్వు నా స్నేహితురాలివని మా కృష్ణారెడ్డి కనిపెట్టాడు. స్నేహితులు పెద్దమనిషి తరహాగా మాట్లాడుకోవడం స్నేహానికి అపచారమని వాడి భావన."

"నిజమే, మరి. నేనుకూడా మా దెయ్యాన్ని చూద్దామని వచ్చాను. హాస్పిటల్‌లో పడి ఏడుస్తూ ఉందది. బస్సులు దొరకడంలేదు" అంది నవ్వుతూ రెడ్డికి తృప్తికలిగే పదజాలంతో.

"తడిసిపోతున్నావు కారెక్కు! మావాడు ఏమీ అనుకోడులే!"

స్టీరింగ్ పట్టుకుని ఏదో జ్ఞాపకం తెచ్చుకుంటున్న వాడిలా పరధ్యానంగా ఉండిపోయిన రెడ్డి "కూర్చోండి" అన్నాడు.

"థాంక్స్" అని బేక్‌డోరు తీసి లోపల కూర్చుంది సుబ్బలక్ష్మి.

కారు బయలుదేరింది.

"లిఫ్ట్ అడుగుదామనుకుంటూంటే తెలిసినవాళ్ళే అయారు" అంది సుబ్బలక్ష్మి కొంగుతో మొహం తుడుచుకుంటూ.

"మా వాడుకూడా తెలుసేమిటి నీకు?"

చిన్నగా నవ్వింది సుబ్బలక్ష్మి. ఆమె అంతే. కొంటె ప్రశ్నలకీ, అల్లరి చిల్లరి రిమార్కులకీ నవ్వుతోనే సమాధానం.

"కృష రెడ్డి అని చెబుతూంటానే — వీడు. కాలరీస్‌లో వీళ్ల నాన్న మేనేజరు. ఏం మేనేజర్రా — జనరలా, జోనలా?"

మరొకప్పుడైతే తన తండ్రి హోదాని గుర్తించుకోవడంలో నేను శ్రద్ధవహించనందుకు — ఆ రెండు మాటలూ నన్ను తికమకపెడుతున్నాయని చెబుతున్నా వినక — నాతో పోట్లాడేవాడే! కాని అప్పుడుమాత్రం ఊరుకున్నాడు.

"ఈవిడ నా ఫ్రెండ్. ఎల్. ఐ. సి. లో ఉద్యోగం."

"నమస్తే" అంది సుబ్బలక్ష్మి.

"నమస్తే" అన్నాడు రెడ్డి స్టీరింగ్‌మీదనించి చెయ్యి కొంచెం ఎత్తి.

ఆ తరవాత నాకూ, సుబ్బలక్ష్మికీమధ్య మంచి హుషారుగా సంభాషణ దొర్లిపోయింది. నేను సీట్లో వీలయినంతవరకూ వెనక్కి తిరిగే కూర్చున్నాను.

లక్డీకాపూల్ దగ్గిర దిగిపోయింది సుబ్బలక్ష్మి.

వదులుకోలేను."

"ఆల్‌రైట్, లేకపోతేమాత్రం నువ్వు తగ్గ నేను చేసుకుంటాను."

నాకు నవ్వు వచ్చింది వాడి ధోరణికి. మేం ఇద్దరం ఒకే ప్లేట్లో పకోడీలు తింటున్నప్పుడు మిగిలిన ఆఖరి పకోడీని 'నువ్వు తింటావా, నన్ను తినెయ్యమన్నావా?' అన్నట్టుంది.

"ఇంతకీ సుబ్బలక్ష్మి నిన్ను చేసుకోవడానికి ఒప్పుకోవద్దూ?"

"ఒప్పుకున్నట్టే. ఇవాళ పొద్దున్న ఇక్కడికి వచ్చింది. నేనే వాళ్లింటికి వెళ్ళి పిలుచుకువచ్చాను. అదంతా అలా జరిగినందుకు చాలా బాధపడుతున్నానని ఏవేవో చెప్పుకోడానికి పిలిచాను. ఈ ఇల్లూ అదీ చూసి ముచ్చటపడిపోయింది. వదిలిపెట్టాలనిపించ లేదంది."

వాడు చెప్పుకుపోతూంటే నేను పరధ్యానంలో పడిపోయాను. అలా ఎంతసేపు కూర్చున్నానోగాని హఠాత్తుగా లేచి "సరే, సుబ్బులు అభిప్రాయం కనుక్కుని చెబుతాను" అన్నాను.

ఆ క్షణాన తను చెబుతున్నదానికీ, నే నన్నదానికీ సంబంధం లేనట్టుంది, రెడ్డి వెర్రిగా చూశాడు.

"వాన పడేలా ఉంది. వస్తాను" అని చెప్పి త్వరగా బయటపడ్డాను. ఆకాశం అంతా కారు మబ్బులతో మూసుకుపోయింది. ఇహ ఆ పూట హోటలుకి వెళ్లాలేదు; తిండి తినాలేదు.

నా గది చేరుకుంటూఉండగా చినుకులు ప్రారంభ మయేయి. గది తాళం తీస్తూవుంటే కనిపించింది సుబ్బలక్ష్మి పక్కవాటా ఆడవాళ్లతో మాట్లాడుతూ. నే నామెని చూడనట్టే తలుపు తీసి, లైటు వేసి మంచంమీద కూలబడ్డాను.

"భోంచేశారా?" అంటూ వచ్చింది సుబ్బలక్ష్మి. జాజిపూల పరిమళం గదిఅంతా నిండిపోయింది. నీలిచీర కట్టుకుంది. పొట్టిచేతుల తెల్లజాకెట్టు వేసుకుంది.

"అబ్బ. జల్లు!" అంటూ తలుపు చేరవేసి పైట నిండుగా కప్పుకుని వచ్చి కుర్చీలో కూర్చుంది.

"జల్లు లోపలికి వస్తున్నందువల్లే తలుపు వేశావని నే ననుకోవాలని నీ ఆలోచనా?"

"మీరుకాదు, అవతలివాళ్ళు అనుకోవాలని" అని నవ్వింది.

నిజం నిర్మొహమాటంగా మాట్లాడేస్తుంది సుబ్బలక్ష్మి. తనతో అదే చిక్కు.

"కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లావుట?"

"నేను వెళ్లలేదు, బాబూ. ఆయనే వచ్చి తీసుకు వెళ్లారు."

"ఇల్లెలా ఉంది?"

"ఇంటికేం? విక్టోరియా ఉంది. ఆధునిక సౌకర్యాలన్నీ అమర్చుకున్నారు. వంటిల్లు నాకు బాగా నచ్చింది. పొగా, సెగా లేకుండా ఎంచక్కా వంట చేసుకోవచ్చు!"

ఉత్సాహంగా తను చెప్పుకుపోతూఉంటే బాధో, కోపమో తెలీని భావం నన్ను చుట్టబెట్టేస్తూంది.

"వదిలిపెట్టి రావాలనిపించలేదనుకోండి."

"అయితే నువ్వు వాణ్ణి చేసుకుంటున్నట్టేనా?"

మొదట వేళాకోళమనుకుని పక్కున నవ్వింది. సుబ్బులు. తరవాత నా మొహంలోని గంభీరత చూసి తెల్లబోయింది. "మీ కేమయినా మతి పోయిందా? ఇప్ప పు.. నేను . . . ఆయన్ని చేసుకోవడం ఏమిటి?"



సముద్ర మథనం
— ఎ. లక్ష్మణరావు (మద్రాసు-12)

ఒక్కొక్క మాటా ఒత్తి పలుకుతూ అంది.

ఇదివరకే నన్ను స్వీకరించినట్టు ధ్వని. నేనో? ఇంకా సంశయిస్తూనేఉన్నాను. ఆనందం, వ్యథా ఒడ్డుకి వస్తున్న, వెనక్కి మళ్లిపోతున్న రెండు కెరటాల్లా కలిసి సుడి తిరిగాయి నాలో.

నా వెర్రిసుబ్బులుని నేనేం సుఖపెట్టగల ననిపించింది. "నిజంగా, సుబ్బులూ, నువ్వు వాణ్ణే చేసుకోవడమే మంచిది. సదుపాయమైన ఇల్లూ, కారూ."

"అరెరె! చరిత్రలాగే పురాణంకూడా పునరావృత్తం అవుతూందే. ఆ నాడు దేవతలు పంపగా నలుడు దమయంతికడకు చనియె! ఇప్పుడు కృష్ణారెడ్డితరఫున మీరు!"

"వేళాకోళంకాదు, సుబ్బులూ. నిజంగా నువ్వు వాణ్ణి . . ."

సుబ్బులు లేచి పైటకొంగు వెనక్కి విసిరింది. "మీరు చాలామందికంటె మంచివారు. అందుకే నన్ను వదుల్చుకోవడంలోకూడా మీ మంచితనం చూపిస్తున్నారు."

తటాలున పైకిలేచి తన రెండు జబ్బలూ గట్టిగా పట్టుకుని కుదుపుతూ "ఇలాగా నువ్వు నన్ను అర్థం చేసుకున్నావు? అవ్వ!" అన్నాను.

జబ్బలు నొప్పిపెట్టినందువల్లో లేక మొగాడి బలం ముందు అసహాయనయ్యాను కదా అన్న ఉక్రోషంవల్లో సుబ్బులు కళ్లలో గిర్రున నీళ్ళు తిరిగేయి. "ఎందుకు దాస్తారింకా? ఆ గొడవ మీకు తెలీదనా?"

"అంతా తెలుసు. కాని ఇది వదుల్చుకోవడంకాదు, స్నేహితుడు సంతోషిస్తాడనీ, నువ్వు సుఖపడతావనీ . . . నిన్ను . . ."

"ఓహో! త్యాగమన్నమాట!" అని కన్నీళ్లలోంచే పక్కున నవ్వింది సుబ్బులు.

చిన్నబోయిన నా మొహం చూసి మృదువుగా అంది సుబ్బులు:

"మీ స్నేహితుడికి నిజంగా నేను కావాలను కుంటున్నారా? తనవల్ల నాకు గొప్ప అన్యాయం జరిగిపోయినట్టు బాధపడుతున్నాడాయన. నష్టపరిహారం చెల్లించినట్టుంటుందనీ . . ."

"అదా?" అని తన జబ్బలు వదిలాను. జాకెట్టు చేతులకి దిగువగా నా పిడికిళ్ళు బిగిసిన చోట ఎర్రని చారలు తేలాయి.

"తప్పంతా తనదే అయినట్టు ఆయనంత బాధ పడిపో అక్కర్లేదు నిజానికి. నేనూ అంత వంగనాచి నేంకాదు. అలా ఉలిక్కిపడకండి. రెక్కలు రాగానే తోటంతా తెగ తిరుగుతుంది సీతాకోకచిలుక. అలాగే నేను తిరిగేదాన్ని. అప్పుడప్పుడే నా దేహంలో వస్తున్న అందాల్ని మెచ్చుకుంటున్నట్టు చూసే ఆయనంటే నాకూ — ఏమిటమ్మా అదీ — అదో ఇదిగా ఉండేది."

"అవ్వ! ఎలాటి విషయాలు చెబుతావు, సుబ్బులూ, నువ్వు!"

నా మాటలు విననట్టే చెప్పుకుపోయింది: "ఇప్పటికీ జ్ఞాపకం! డాబామీద ఆయన నించుని చూస్తున్నప్పుడు అందని పూలకోసం చేతులు చాచి ఎగరడం . . ."

"అవ్వ!"

"దేని కంత ఆశ్చర్యం? అప్పలా ఓమూల పత్తులు చేసుకుంటూ కూర్చునేదాన్ని అని చెబితే ఆశ్చర్యపడ రేమో మీరు? లేకపోతే వడ్లీలు కట్టుకుంటూ ఇనప్పెట్టెదగ్గిర — పక్కా షావుకారునేమో కదూ. ఎలాటి మనుషులండీ మీరు! అవ్వ!" అంది నన్ననుకరిస్తూ నోరు నొక్కుకుని.

"నీ నోరు అలా నొక్కబడదు" అని తన చెయ్యి తీసేసి నా . . .

* * *

ఒక నిట్టూర్పు వినబడింది ఫోనులో. "చాలా అదృష్టవంతురాలురా" అంటున్నాడు కృష్ణారెడ్డి.

మిస్ జిన్నా మరణం గురించి అయిఉంటుంది వీడు మాట్లాడుతున్నది.

"అవును. అనాయాసమరణం కదా మరి" అన్నాను.

"మరణమా? ఏమిట్రా నువ్వనేది?"

హెడ్డింగులేగాని వివరాలు చదవడు వీడు. "నిద్రలో ఉండగా హార్ట్ ఫెయిలయి చచ్చింది."

"నిన్న పొద్దున్నేకదురా నా దగ్గిరికి వచ్చిందా? ఏమిటి గిరాకీ? హైదరాబాద్‌నిగాని పాకిస్తాన్‌లో"

"అహ్హహ్హ! నిన్నపొద్దున్న నీదగ్గిరికి వచ్చిందా? కలిపెయ్యమంటుందా ఏం? ఒకప్పుకోకు."

"వెధవా! సుబ్బలక్ష్మి గురించిరా నేను మాట్లాడుతున్నది."

"అరెరె! ఏమయింది సుబ్బలక్ష్మికి?"

"చాలా అదృష్టవంతురాలురా!"

"ఎందుకో?"

"పేపరువార్తలూ, క్రికెట్‌స్కోరూ, ఫిల్మ్ కబుర్లూ ఇలాటివాటితో కాలక్షేపంచేసే నాలాటి వ్యర్థుణ్ణి పెళ్లాడేకంటె నీలాటి — వెల్ — నీలాటి యోగ్యుణ్ణి చేసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది నాకు."

నా గుండె గొంతుకలోనికి వచ్చినట్లయింది.

"మై డియర్ రెడ్డీ! నీకు నామీదున్న అభిమానం వల్ల అలా అంటావు. మేం రెక్కాడితేగాని డొక్కాడని వాళ్లం. నీకు శ్రమపడవలసిన అవసరంలేదు కనక..."

నవ్వాడు రెడ్డి. "ఓదార్పు మొదలెట్టావు! రాత్రి ఏడున్నరకి మా ఇంట్లో డిన్నర్ మీకు. మీ... ఏమనను మిమ్మల్ని? దంపతులందాం అంటే పెళ్లి కాలే దింకా. ప్రేమికులందాంఅంటే ప్రేమించుకోలేదంటావు. ఆల్‌రైట్. మీ ప్రేమించని ప్రేమికు లుభయులూ రావాలి. సుబ్బలక్ష్మికి చెప్పాను. వస్తానంది. నువ్వుకూడా బుద్ధిగా..." అని ఫోను పెట్టేశాడు నా జవాబుకోసం ఆగక.

ఎంగేజ్‌డ్.

★